BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం
BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com
హైదరాబాద్ | బుధవారం జూన్ 24 2026 | balagamtv100@gmail.com | పేజీలు-8

## సనత్‌నగర్ టిమ్స్‌లో 177 పోస్టులకు నోటిఫికేషన్

### అర్హుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

సనత్‌నగర్‌లోని తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్)లో ఖాళీ పోస్టుల భర్తీకి నిమ్స్ యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసింది. టిమ్స్ ఆసుపత్రి పరిపాలనను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించేందుకు అవసరమైన సిబ్బంది నియామక బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం నిమ్స్‌కు అప్పగించిన నేపథ్యంలో ఈ నియామక ప్రక్రియ చేపట్టింది. కాంట్రాక్ట్/తాత్కాలిక ప్రాతిపదికన ఒక సంవత్సరం కాలపరిమితికి గాను టెక్నికల్, అడ్మినిస్ట్రేటివ్, సపోర్ట్ సర్వీసెస్ విభాగాల్లో మొత్తం 122 పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. టెక్నికల్ విభాగంలో ల్యాబ్ టెక్నీషియన్, అనస్థీషియా టెక్నీషియన్, ఎక్స్‌రే, సీటీ, ఎంఆర్ఐ, ఈసీజీ, క్యాథ్‌ల్యాబ్, బ్లడ్ బ్యాంక్, బయోమెడికల్ తదితర పోస్టులు భర్తీ చేయనున్నారు. పరిపాలనా విభాగంలో సీనియర్ అసిస్టెంట్, సూపర్‌వైజర్, హెల్త్ ఇన్‌స్పెక్టర్, అకౌంటెంట్ తదితర పోస్టులు ఉన్నాయి. అదేవిధంగా వివిధ వైద్య విభాగాల్లో 24 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్ విడుదలైంది. మరో 31 పోస్టులను ప్రత్యేకంగా భర్తీ చేయనున్నట్లు నిమ్స్ ప్రకటించింది.



## ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని పెంచాలి..

### సీఎంఆర్ గడువును పొడిగించాలి: కేంద్రాన్ని కోరిన ఉత్తమ్ కుమార్ రెడ్డి

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ రైతుల ప్రయోజనాల పరిరక్షణే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రబీ 2025-26 సీజన్‌లో రాష్ట్రంలో రికార్డు స్థాయి లో వరి కొనుగోళ్లు జరిగిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం ధాన్యం సేకరణ లక్ష్యాలను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పెంచాలని, అలాగే కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్) సరఫరా గడువులను పొడిగించాలని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కోరారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి న్యూఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి గింజను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

**80.09 లక్షల మెట్రిక్ టన్నుల వరి సేకరణ**

రబీ 2025-26 సీజన్‌లో ఇప్పటివరకు రాష్ట్రంలో 80.09 లక్షల మెట్రిక్ టన్నుల వరిని సేకరించినట్లు మంత్రి తెలిపారు. కొనుగోలు ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని చెప్పారు. ఖరీఫ్, రబీ కలిపి 2025-26 మార్కెటింగ్ సీజన్‌లో 152 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా వరి సేకరణ జరిగి చారిత్రాత్మక రికార్డు నమోదైందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి సేకరణ అంచనాలు సమర్పించినప్పటికీ, కేంద్రం కేవలం 35 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం (51.47 లక్షల మెట్రిక్ టన్నుల వరికి సమానం) లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించిందని ఆయన పేర్కొన్నారు.

**రూ.16,446 కోట్ల అదనపు భారం**

గత మూడు సీజన్లలో కేంద్రం నిర్దేశించిన లక్ష్యాలకు మించి రాష్ట్ర ప్రభుత్వం 69.50 లక్షల మెట్రిక్ టన్నుల వరిని అదనంగా కొనుగోలు చేయాల్సి వచ్చిందని మంత్రి తెలిపారు. దీంతో రాష్ట్ర ఖజానాపై రూ.16,446 కోట్ల అదనపు ఎంఎస్‌పీ భారం పడిందన్నారు. తీవ్ర ఎండలు, హమాలీల కొరత, నిల్వ సామర్థ్య సమస్యలు, భారీగా వరి రాక, అకాల వర్షాలు వంటి ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం వెనుకడుగు వేయలేదని ఆయన స్పష్టం చేశారు.

**సీఎంఆర్ గడువుల పొడిగింపు కోరిన ప్రభుత్వం**

రబీ 2024-25కు సంబంధించి ఇంకా 5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం, ఖరీఫ్ 2025-26కు సంబంధించి 14.24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కేంద్ర పూల్‌కు సరఫరా చేయాల్సి ఉందని మంత్రి తెలిపారు. నిల్వ స్థలాల కొరత, మిల్లింగ్ సామర్థ్యాలపై ఒత్తిడి, ఒకేసారి పలు సీజన్ల కొనుగోళ్లు కొనసాగుతున్న నేపథ్యంలో:

రబీ 2024-25 సీఎంఆర్ సరఫరా గడువును 60 రోజులు పొడిగించాలని

ఖరీఫ్ 2025-26 గడువును 120 రోజులు పెంచాలని

రబీ 2025-26 సేకరణ లక్ష్యాన్ని 35 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం నుంచి 54.50 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచాలని

భవిష్యత్తులో ఖరీఫ్ 2026-27 సీజన్‌కు సంబంధించి కేంద్రం నిర్ణయించే సేకరణ లక్ష్యాలు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించే ఉత్పత్తి, కొనుగోలు అంచనాలకు అనుగుణంగా ఉండాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. రైతు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర లభించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, రైతు ప్రయోజనాల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికీ రాజీపడదని మంత్రి స్పష్టం చేశారు.

# మెట్రోపై కేంద్ర-రాష్ట్ర చర్చలు ఫలప్రదం

- **ఫేజ్-1 స్వాధీనం, ఫేజ్-2 విస్తరణకు కీలక ముందడుగు**

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-1 స్వాధీనం, ఫేజ్-2 విస్తరణకు సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రులు మరియు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు సానుకూల ఫలితాలు ఇచ్చాయి. రెండు రోజుల పాటు ఢిల్లీలో జరిగిన వరుస సమావేశాల్లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సోమవారం రాత్రి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్తృతంగా చర్చించారు. అనంతరం మంగళవారం ఉదయం కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాసంలో మరో కీలక సమావేశం జరిగింది. సమావేశంలో హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 వాల్యుయేషన్, ప్రభుత్వ స్వాధీనం, అవసరమైన రుణాల సమీకరణ, రుణ సంస్థల ఎంపిక, అలాగే ఫేజ్-2 విస్తరణకు సంబంధించిన వ్యయం, నిధుల సమీకరణ వంటి అంశాలపై చర్చించారు.

మెట్రో ఫేజ్-1 విలువ నిర్ధారణ, ఫేజ్-2 విస్తరణ సాధ్యాసాధ్యాలపై సమగ్ర అధ్యయనం చేయడానికి ాదీక్ష్మిజ్తూిాా సంస్థను కన్సల్టెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ సమర్పించే నివేదిక ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ చేపట్టనున్నారు.

కన్సల్టెంట్ అధ్యయనం వేగంగా పూర్తయ్యేలా కేంద్ర ప్రభుత్వం తరపున ఒక అధికారి, రాష్ట్ర ప్రభుత్వం తరపున మున్సిపల్



పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని సమన్వయ అధికారులుగా నియమించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ అధికారులు పరస్పర సమన్వయంతో ప్రక్రియను ముందుకు తీసుకెళ్లనున్నారు.



## కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు?

### కేంద్ర సర్వీసుల నుంచి రిలీవ్

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ ప్రభుత్వ తదుపరి చీఫ్ సెక్రటరీ (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నియామకంపై ఊహాగానాలు వేగం పుంజుకున్నాయి. ప్రస్తుతం కేంద్ర సర్వీసుల్లో ఉన్న ఆయనను కేంద్ర ప్రభుత్వం రిలీవ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకే ఆయనను కేంద్ర సేవల నుంచి విడుదల చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొనడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో ఈ పరిణామం రాష్ట్ర పరిపాలనా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో తదుపరి సీఎస్ రేసులో ఉన్న అధికారుల్లో సంజయ్ జాజు పేరు ప్రధానంగా వినిపిస్తోంది.సీఎస్ పదవికి సీనియర్ ఐఏఎస్ అధికారులు వికాస్ రాజ్, జయేశ్ రంజన్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నప్పటికీ, సంజయ్ జాజును కేంద్రం రాష్ట్రానికి రిలీవ్ చేయడం ఆయన నియామక అవకాశాలను మరింత బలపరిచిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. 1992 బ్యాచ్ తెలంగాణ క్యాడర్‌కు చెందిన సంజయ్ జాజు గత 12 ఏళ్లుగా కేంద్ర సర్వీసుల్లో కొనసాగుతున్నారు. 2014 నుంచి వివిధ కీలక బాధ్యతలు నిర్వహించిన ఆయన, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు.

## ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఇంట్లో ఏసీబీ సోదాలు

### ఆదాయానికి మించి ఆస్తులు:

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి నివాసాల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సోమవారం విస్తృతంగా సోదాలు నిర్వహించారు. నిజామాబాద్ ప్రగతినగర్‌లోని ఆయన నివాసంతో పాటు హైదరాబాద్ మచ్చబొల్లారంలోని ఇంటిలో కూడా తనిఖీలు చేపట్టారు. మల్లారెడ్డికి సంబంధించిన బంధువులు, సన్నిహితుల ఇళ్లలో కలిపి మొత్తం 11 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో సోదాలు నిర్వహించాయి. ఈ దాడుల్లో దాదాపు రూ.3 కోట్ల విలువైన ఆస్తులను అధికారులు గుర్తించినట్లు సమాచారం.

సోదాల సందర్భంగా రూ.3.30 లక్షల నగదు, రూ.50 వేల బ్యాంకు నిల్వలు, మూడు బ్యాంకు లాకర్లు బయటపడ్డాయి. అదనంగా నాలుగు ఇళ్లు, ఒక వాణిజ్య భవనం, ఎనిమిది ఇళ్ల స్థలాలు, 10.3 ఎకరాల వ్యవసాయ భూమిని అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. సోదాల అనంతరం మల్లారెడ్డిని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం హైదరాబాద్‌కు తరలించినట్లు సమాచారం. స్వాధీనం చేసుకున్న ఆస్తులు, పత్రాలపై ఏసీబీ అధికారులు మరింత విచారణ కొనసాగిస్తున్నారు.

## ఆర్‌టీఐ సవరణలు నిలిపివేయాలి

**లేకుంటే జూలై 5 నుంచి నిరవధిక నిరాహార దీక్ష**
**మహారాష్ట్ర ప్రభుత్వానికి అన్నా హజారే హెచ్చరిక**



**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ)లో మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన సవరణలను వెంటనే ఉపసంహరించుకోకపోతే జూలై 5 నుంచి నిరవధిక నిరాహార దీక్ష చేపడతానని సామాజిక కార్యకర్త ాలఅఖు ఝుఝుతీవ హెచ్చరించారు. ఇటీవల ప్రభుత్వం చేసిన ఆర్‌టీఐ నిబంధనల సవరణలు చట్టం అసలు స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ణవజవఅుతీు ఖీుఎఅఖుజఅంకు లేఖ రాసిన హజారే, కొత్త నిబంధనలు పారదర్శకతను బలహీనపరుస్తాయని, సమాచార హక్కును పరిమితం చేస్తాయని పేర్కొన్నారు.

ఆర్‌టీఐ దరఖాస్తులపై ఫీజులు పెంచడాన్ని కూడా ఆయన తప్పుబట్టారు. సమాచార హక్కు చట్టం ఆదాయం సమకూర్చే సాధనం కాదని, ప్రజలకు సమాచారం అందించడమే దాని ప్రధాన ఉద్దేశమని గుర్తు చేశారు. ఫీజులు పెంచితే, సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేసే అధికారులపై విధించే జరిమానాలను కూడా పెంచాలని డిమాండ్ చేశారు. దరఖాస్తుదారులు తప్పనిసరిగా గుర్తింపు పత్రం సమర్పించాలన్న నిబంధనపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆర్‌టీఐ చట్టం ప్రకారం సమాచారం కోరే వ్యక్తి తన వివరాలు లేదా సమాచారం కోరడానికి గల కారణాలను వెల్లడించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

## రాజకీయ డ్రామాలాడుతున్న రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

హైదరాబాద్ మెట్రో రైలు అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాజకీయ డ్రామాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. శేరిలింగంపల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

హైదరాబాద్ మెట్రో రైలు ఆస్తుల విలువ సుమారు రూ.30 వేల కోట్లు ఉంటుందని, ఆ ఆస్తులపై రాష్ట్ర ప్రభుత్వం కన్నేసిందని కేటీఆర్ ఆరోపించారు. ఆస్తులను కుటుంబ సభ్యులు, అనుచరులకు అప్పగించే కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఈ క్రమంలో ఎల్ అండ్ టి అధికారులను ఒత్తిడికి గురిచేసి రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారని పేర్కొన్నారు.

మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన రూ.14 వేల కోట్ల అప్పును రాష్ట్ర ప్రజలపై మోపే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించిన మెట్రో విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఆమోదం తెలుపలేదని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కలిసి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఎయిర్‌పోర్టు మెట్రోను రద్దు చేసిన రేవంత్ రెడ్డి, మెట్రో విస్తరణకు అనుమతి ఇవ్వని కిషన్ రెడ్డిని ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు.

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై కూడా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ తరపున కార్యకర్తల కృషితో గెలిచిన గాంధీ స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ.9,500 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, గత రెండేళ్లలో నియోజకవర్గానికి ఎంత నిధులు తీసుకువచ్చారో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

శేరిలింగంపల్లిలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలంటే కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

## మిగులు టీచర్ల సర్దుబాటుకు గ్రీన్‌సిగ్నల్

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో మిగులు ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియకు పాఠశాల విద్యాశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రక్రియను అమలు చేసే అధికారాన్ని జిల్లా కలెక్టర్లకు అప్పగిస్తూ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. జిల్లాల్లో విద్యార్థుల సంఖ్య, పాఠశాలల అవసరాలు, సబ్జెక్టులవారీగా ఉపాధ్యాయుల లభ్యతను క్షుణ్ణంగా పరిశీలించి సర్దుబాటు చేపట్టాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ సూచించారు. జూన్ 20 నాటి విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్‌మెంట్)ను ప్రాతిపదికగా తీసుకుని, ప్రభుత్వం జారీ చేసిన జీవో-25 నిబంధనల మేరకు ఈ ప్రక్రియను అమలు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను కేటాయించడం ద్వారా పాఠశాలల్లో బోధన సిబ్బంది కొరతను నివారించడం, అందుబాటులో ఉన్న ఉపాధ్యాయులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ఈ చర్య ప్రధాన లక్ష్యంగా అధికారులు పేర్కొన్నారు.

## అయోధ్య విరాళాల కేసు.. ప్రభుత్వానికి సిట్ నివేదిక

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

అయోధ్య రామాలయ విరాళాల వ్యవహారానికి సంబంధించిన వివాదంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి తన దర్యాప్తు నివేదికను సమర్పించింది. ఈ వ్యవహారంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణ అనంతరం సిట్ పలు కీలక సిఫారసులు చేసినట్లు సమాచారం. సుమారు 150 పేజీల ప్రాథమిక నివేదికలో సంబంధిత వ్యవహారంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, ఆలయ ట్రస్ట్‌ను పునర్వ్యవస్థీకరించాలని సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. అలాగే ఆలయ పరిపాలనను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు సీనియర్ ఐఏఎస్ అధికారిని సీఈవోగా నియమించాలని సూచించింది.

గత ఐదేళ్ల ఆర్థిక లావాదేవీలు, విరాళాల వినియోగంపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని కూడా సిట్ అభిప్రాయపడింది. ప్రస్తుతం సమర్పించిన నివేదిక ప్రాథమికమైనదేనని, మరింత లోతైన దర్యాప్తు కోసం అదనపు సమయం అవసరమని సిట్ ప్రభుత్వాన్ని కోరినట్లు సమాచారం. ఈ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు, తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది.

## మద్యం మానాలని చెప్పిన తల్లిని హత్య చేసిన కూతురు, మనవడు

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

మద్యం సేవించడం మానుకోవాలని సూచించిన 70 ఏళ్ల వృద్ధురాలిని ఆమె సొంత కుమార్తె, మనవడు దారుణంగా హత్య చేసిన ఘటన బెంగళూరులోని కెంగేరిలో కలకలం రేపింది. క్రికెట్ బ్యాట్, కర్రలతో దాడి చేసి వృద్ధురాలి ప్రాణాలు తీశారు. పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.

పోలీసుల వివరాల ప్రకారం, హసన్ జిల్లాకు చెందిన జయమ్మ (70) తన కుమార్తె భాగ్యలక్ష్మి (49), మనవడు లిలికుశాల్ (26)తో కలిసి కెంగేరిలోని సుభాష్‌నగర్‌లో నివసిస్తున్నారు. తల్లీకొడుకులు తరచూ మద్యం సేవించి గొడవలకు దిగుతుండటంతో స్థానికులు గతంలో పలుమార్లు హెచ్చరించారు. మద్యం అలవాటు కారణంగా కుశాల్‌ను కొంతకాలం పునరావాస కేంద్రానికి పంపించినప్పటికీ, తిరిగి వచ్చిన తర్వాత మళ్లీ మద్యం సేవించడం ప్రారంభించాడు.జూన్ 22 తెల్లవారుజామున మద్యం తాగడాన్ని జయమ్మ తీవ్రంగా తప్పుబట్టడంతో కుటుంబంలో ఘర్షణ చోటుచేసుకుంది. ఆవేశానికి గురైన భాగ్యలక్ష్మి, కుశాల్ కలిసి క్రికెట్ బ్యాట్, కర్రలతో ఆమెపై విచక్షణారహితంగా దాడి చేశారు. వృద్ధురాలి కేకలు విన్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు హాల్ సమీపంలోని బాత్రూమ్ వద్ద జయమ్మ మృతదేహాన్ని గుర్తించారు. ఈ ఘటనపై కెంగేరి పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద హత్య కేసు నమోదు చేసి, నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు.

## రాష్ట్రపతితో ప్రధాని భేటీ..

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో రాష్ట్రపతి భవన్‌లో భేటీ అయ్యారు. పద్మ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం అనంతరం జరిగిన ఈ సమావేశం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ భేటీకి సంబంధించిన వివరాలను రాష్ట్రపతి కార్యాలయం సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా వెల్లడించింది. అయితే సమావేశంలో చర్చించిన అంశాలపై అధికారిక సమాచారం వెలువడలేదు. ఇదిలా ఉండగా, కేంద్ర మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఊహాగానాలు జోరందుకున్న నేపథ్యంలో ప్రధానమంత్రి రాష్ట్రపతిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. కేరళకు చెందిన కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి జార్జి కురియన్ తన పదవికి రాజీనామా చేయగా, రాష్ట్రపతి వెంటనే ఆ రాజీనామాను ఆమోదించినట్లు సమాచారం. త్వరలో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో పార్టీ బాధ్యతలు చేపట్టేందుకు మరికొందరు కేంద్ర మంత్రులు కూడా



రాజీనామా చేసే అవకాశాలు ఉన్నట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. అలాగే ఇటీవల ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరిన నేతలకు కేంద్ర మంత్రివర్గంలో ప్రాధాన్యత కల్పించే అవకాశాలపై కూడా చర్చ జరుగుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గంలో త్వరలోనే విస్తరణ జరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.




## నీట్ పేపర్ లీక్‌పై సీజేపీ నిరసన

### 'డైపర్ విరాళాల' ప్రచారానికి పిలుపు

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ ఆరోపణల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వినూత్న నిరసనకు పిలుపునిచ్చింది. 'డైపర్ విరాళాల ప్రచారం' పేరుతో మంగళవారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీజేపీ ఒక ప్రకటన విడుదల చేసింది. పార్టీ మద్దతుదారులు, కార్యకర్తలు ధర్నాకు డైపర్లు తీసుకురావాలని, వాటిపై 'ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి' అనే నినాదాలు రాయాలని కోరింది. 'డైపర్ ఏ డే కీప్స్ లీక్స్ అవే' అనే నినాదంతో చేపడుతున్న ఈ ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పార్టీ పిలుపునిచ్చింది. నీట్ యూజీ పరీక్ష నిర్వహణలో జరిగిన లోపాలు, పేపర్

# కన్నుల పండువగా పద్మ అవార్డుల ప్రదానోత్సవం

### 65 మంది ప్రముఖులకు పురస్కారాలు

### అందజేసిన రాష్ట్రపతి

రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం నిర్వహించిన రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవం కన్నుల పండువగా సాగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు ప్రదానం చేశారు.

ఈ విడతలో మొత్తం రెండు పద్మ విభూషణ్, ఏడు పద్మభూషణ్, 56 పద్మశ్రీ పురస్కారాలు అందజేశారు. మలయాళ సినీ రంగానికి చెందిన ప్రముఖ నటుడు మమ్ముట్టి, గాయని అల్కా యాగ్నిక్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి కె.టి. థామస్, సాహిత్యం, విద్యారంగాల్లో విశేష సేవలు అందించిన మలయాళ జర్నలిస్టు పి. నారాయణన్‌లకు పద్మభూషణ్ పురస్కారాలు లభించాయి.

ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడికి కూడా రాష్ట్రపతి పద్మభూషణ్ పురస్కారం అందజేశారు. టెన్నిస్ క్రీడాకారుడు విజయ్ అమృత్‌రాజ్, పారిశ్రామికవేత్త ఎస్‌కేఎం మైలనందన్, సామాజిక కార్యకర్త వెల్లపల్లి నటేషన్, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ సతీమణి రూపి సోరెన్‌లకు కూడా పద్మభూషణ్ అవార్డులు ప్రదానం చేశారు.క్రికెటర్ రోహిత్ శర్మ పద్మశ్రీ పురస్కారాన్ని స్వీకరించారు. తెలుగు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్, నటుడు ఆర్. మాధవన్, ప్రముఖ శాస్త్రవేత్త జి. చంద్రమౌళి తదితరులు పద్మశ్రీ అవార్డులను అందుకున్నారు ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి మిత్ షా, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.




# బ్రిక్స్ దేశాల భద్రతా సహకారం బలోపేతం కావాలి:



### ప్రధాని మోదీ

### ఉగ్రవాదం, సైబర్ సవాళ్లపై సమష్టి పోరాటానికి పిలుపు

బలగం టీవీ, హైదరాబాద్

లిలిన్యూఢిల్లీ, జూన్ 24 (ప్రతినిధి):లిలి బ్రిక్స్ దేశాల మధ్య భద్రతా సహకారాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. బ్రిక్స్ దేశాల జాతీయ భద్రతా సలహాదారులు (ఎన్‌ఎస్‌ఏలు), సీనియర్ భద్రతా అధికారులతో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

మారుతున్న ప్రపంచ పరిస్థితుల్లో ఉగ్రవాదం, సైబర్ దాడులు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల వల్ల ఉత్పన్నమవుతున్న సవాళ్లను ఎదుర్కోవడంలో బ్రిక్స్ దేశాలు కీలక పాత్ర పోషించాలని ప్రధాని సూచించారు. సమావేశం అనంతరం ఎక్స్ వేదికగా స్పందించిన మోదీ, టెర్రరిజం సహా అన్ని రకాల భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు సభ్య దేశాలు సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

న్యూఢిల్లీలో భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ అధ్యక్షతన నిర్వహించిన 16వ బ్రిక్స్ ఎన్‌ఎస్‌ఏల సమావేశం విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశానికి హాజరైన సభ్య దేశాల భద్రతా సలహాదారులు, ఉన్నతాధికారుల బృందం అనంతరం ప్రధాని మోదీతో సమావేశమైంది. ఈ సందర్భంగా అంతర్జాతీయ భద్రత, ఉగ్రవాద నిరోధం, సైబర్ భద్రత, సరిహద్దు భద్రత తదితర అంశాలపై చర్చించారు.

2026 సంవత్సరానికి భారత్ బ్రిక్స్ కూటమికి అధ్యక్షత వహిస్తోంది. గతంలో 2012, 2016, 2021 సంవత్సరాల్లోనూ భారత్ ఈ బాధ్యతలు నిర్వహించింది. ఈసారి 'రెసిలియన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్, సస్టైనబిలిటీ' అనే అంశాలను ప్రధాన ఇతివృత్తంగా తీసుకుని ముందుకు సాగుతోంది.

బ్రిక్స్ దేశాల మధ్య సహకారాన్ని మరింత పెంపొందించడం, గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాలకు ప్రాధాన్యం కల్పించడం ఈ ఏడాది ప్రధాన లక్ష్యాలని ప్రధాని మోదీ తెలిపారు. మరింత సురక్షితమైన, సమగ్రమైన ప్రపంచ నిర్మాణానికి భారత్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

ఈ సమావేశానికి బ్రెజిల్, రష్యా, చైనా, దక్షిణాఫ్రికా, ఈజిప్ట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇరాన్, ఇండోనేసియా, ఇథియోపియా, సౌదీ అరేబియా తదితర దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ, రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయిగూ, యూఏఈ జాతీయ భద్రతా మండలి ప్రధాన కార్యదర్శి అలీ మొహ్మద్ అల్ షంసీ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అజిత్ డోభాల్ మాట్లాడుతూ, బ్రిక్స్ ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన కూటముల్లో ఒకటిగా ఎదిగిందన్నారు. సభ్య దేశాలు ప్రపంచ రాజకీయ, ఆర్థిక, భద్రతా వ్యవస్థల్లో మరింత కీలక పాత్ర పోషించే స్థాయికి చేరుకున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో సరిహద్దు భద్రత, ఆహార, ఇంధన భద్రత, వాతావరణ మార్పులు, అంతర్జాతీయ సహకారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు అధికారులు తెలిపారు.

# పాక్‌కు భారత్ గట్టి కౌంటర్

బలగం టీవీ, హైదరాబాద్

పాకిస్థాన్ జల భద్రతకు ముప్పు వాటిల్లితే భారత్‌పై యుద్ధానికి దిగుతామని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలకు భారత్ గట్టి కౌంటర్ ఇచ్చింది. తమ సొంత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడంతో పాటు మానవ హక్కుల ఉల్లంఘనల నుంచి అంతర్జాతీయ దృష్టిని మళ్లించేందుకే పాకిస్థాన్ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో జరుగుతున్న ఆందోళనల వెనుక భారత్ హస్తం ఉందన్న ఆరోపణలను విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఖండించారు. పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాలే అక్కడి ప్రజల ఆందోళనలకు కారణమని పేర్కొన్నారు. దశాబ్దాలుగా పీఓకే ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేయడంతో పాటు పరిపాలనా పరమైన అణచివేతకు పాల్పడటం వల్లే ప్రజలు రోడ్లపైకి వస్తున్నారని ఆయన అన్నారు. నిరసనలను అణచివేసేందుకు నిరాయుధ పౌరులపై బలప్రయోగం చేయడం, పోలీసు దౌర్జన్యాలకు పాల్పడటం వంటి చర్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.

పాకిస్థాన్ ప్రభుత్వం అక్కడి ప్రజలపై అమానుష చర్యలకు పాల్పడుతోందని భారత విదేశాంగ శాఖ ఆరోపించింది. నిత్యావసర వస్తువులు, ఔషధాల సరఫరాను అడ్డుకోవడం, ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం, నిరాయుధ పౌరులపై ప్రాణాంతక బలప్రయోగానికి పాల్పడడం వంటి చర్యలను తీవ్రంగా విమర్శించింది. ఇదిలా ఉండగా, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ, తమ జాతీయ భద్రతకు ముప్పు ఏర్పడితే భారత్‌తో యుద్ధానికి వెనుకాడబోమని వ్యాఖ్యానించారు. చెనాబ్ నదిపై నీటి ప్రవాహాన్ని భారత్ నియంత్రిస్తోందని, నదీ జలాలకు సంబంధించిన సమాచారాన్ని పంచుకోవడం లేదని ఆరోపించారు. ంపశ్చిమాసియా పరిస్థితులపై కూడా రణధీర్ జైస్వాల్ స్పందించారు. దేశ ప్రయోజనాలే భారత ఇంధన విధానానికి ప్రాతిపదిక అని పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజలకు సరసమైన ధరలకు ఇంధనం అందుబాటులో ఉండేలా చూడటం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

ఇటీవల అమెరికా-ఇరాన్ మధ్య అవగాహన ఏర్పడిన అనంతరం హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలు సాధారణ స్థితికి చేరుకున్నాయని తెలిపారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో భారత్ సంబంధాలు మరింత బలోపేతమయ్యాయని, ముఖ్యంగా రక్షణ రంగంలో సహకారం విస్తరించిందని చెప్పారు.




అలాగే, ఖతార్‌లోని రస్ లఫాన్ పారిశ్రామిక నగరంలో జరిగిన గ్యాస్ ప్లాంట్ పేలుడులో 12 మంది భారతీయులు మృతి చెందడంపై రణధీర్ జైస్వాల్ సంతాపం వ్యక్తం చేశారు. మృతుల గుర్తింపుతో పాటు వారి మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు స్థానిక అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.

# లంచం తీసుకుంటూ ఏసిబీకి చిక్కిన ఎస్సై

### స్టేషన్ బెయిల్‌కు రూ. లక్ష డిమాండ్

బలగం టీవీ, హైదరాబాద్



స్టేషన్ బెయిల్ మంజూరు చేసేందుకు లంచం డిమాండ్ చేసిన గాంధీనగర్ పోలీస్ స్టేషన్ ఎస్సై వి. నర్సింహులు ఏసిబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కాడు. మంగళవారం నిర్వహించిన ఉచ్చులో ఏసిబీ అధికారులు ఆయనను అరెస్టు చేశారు. ఏసిబీ అధికారుల వివరాల ప్రకారం, ఓ కేసులో నిందితుడికి స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు ఎస్సై నర్సింహులు రూ. లక్ష లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే అంత మొత్తాన్ని చెల్లించలేనని బాధితుడు కోరినా ఎస్సై స్పందించలేదని తెలిపారు. దీంతో బాధితుడు అవినీతి నిరోధక శాఖ (ఏసిబీ) అధికారులను ఆశ్రయించాడు. ముందస్తు ప్రణాళిక ప్రకారం ఎస్సైకి రూ.50 వేల నగదు అందజేస్తుండగా ఏసిబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

అనంతరం నిర్వహించిన రసాయన పరీక్షల్లో ఎస్సై చేతులకు పాజిటివ్ ఫలితాలు రావడంతో ఆయనను అరెస్టు చేశారు. అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించింది. దీంతో ఎస్సై నర్సింహులను చంచల్‌గూడ కేంద్ర కారాగారానికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసిబీ అధికారులు తెలిపారు.



# 8 మందిని చంపిన సైకో కిల్లర్

బలగం టీవీ, హైదరాబాద్

ఛత్తీస్‌గఢ్‌లో 8 మందికి విషమిచ్చి చంపిన 'సైకో కిల్లర్'ను పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. బలోదాబజార్ జిల్లా ఖార్వే గ్రామంలో వరుస హత్యలకు పాల్పడుతున్న రామ్ సహాయ్ జైశ్వాల్(46)ను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. జైశ్వాల్ బాధితుల అంత్యక్రియలకు హాజరవుతూ, తన కదలికలపై అనుమానం రాకుండా చూసుకున్నాడని, బాధిత కుటుంబాలను కలుసుకునేవాడని పోలీసులు తెలిపారు.

చివరి హత్య జరిగిన నెల రోజుల తర్వాత సైకో కిల్లర్ పోలీసులకు పట్టుబడ్డాడు. ఫిబ్రవరి-మే మధ్య కాలంలో దారుణమైన వరుస హత్యల పరంపర ఆ గ్రామాన్ని పట్టిపీడించింది. చిన్నపాటి వివాదాల కారణంగా బాధితులపై పెంచుకున్న పగ, ప్రతీకారం, మానసిక అసహనంతో సైకో కిల్లర్ జైశ్వాల్ ఈ హత్యలకు పాల్పడినట్టు పోలీసులు భావిస్తున్నారు. ప్రాణాంతకమైన 'బోరాక్స్ పౌడర్'ను గత కొంతకాలంగా 8 మంది పురుషులకు ఇచ్చి చంపినట్టు పోలీసులు చెప్పారు. సైకో కిల్లర్ హత్యలపై పోలీసులు గత రెండు వారాలుగా దర్యాప్తు సాగిస్తున్నారు.

## అమర్‌నాథ్ యాత్రికులకు ఇన్సూరెన్స్ పెంపు.. యాత్రికులకు అందే సేవలపై కీలక ప్రకటన

బలగం టీవీ, హైదరాబాద్

పరమశివుడి భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అమర్‌నాథ్ యాత్ర 2026కు సర్వం సిద్ధమవుతోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్‌లోని ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తోంది. జూలై 3న ఈ యాత్ర ప్రారంభమై, ఆగస్టు 28న ముగియనుంది.

Amarnath Yatra 2026 : పరమశివుడి భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అమర్‌నాథ్ యాత్ర 2026కు సర్వం సిద్ధమవుతోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్‌లోని ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తోంది. జూలై 3న ఈ యాత్ర ప్రారంభమై, ఆగస్టు 28న ముగియనుంది. ఈ సందర్భంగా యాత్రికులకు, పర్యాటకులకు, అక్కడి సాధారణ ప్రజలకు కూడా స్తానిక అధికారులు ట్రాఫిక్ సహా, ఆరోగ్యం వంటి అంశాల్లో కొన్ని సూచనలు చేశారు. ముఖ్యంగా అమర్‌నాథ్ యాత్రికులు ఈ సూచనలను తప్పకుండా తెలుసుకోవాలి.లిలి

యాత్రికుల రక్షణ, భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ ఎక్కువగా ఉండే కొన్ని మార్గాల్లో నిర్దిష్ట సమయం వరకు భక్తులను అనుమతించబోరు. నవయుగ టన్నెల్‌ను మూసేస్తారు. కాశ్మీర్ నుంచి జమ్మూ వచ్చే వాహనాలను ఉదయం 11.30 గంటల వరకు అనుమతించారు. అలాగే, జమ్మూ నుంచి కాశ్మీర్ వెళ్లే వాహనాలను మధ్యాహ్నం 3.00 తర్వాత అనుమతించరు. అలాగే, మరికొన్ని రూట్లలో కూడా నిర్దిష్ట సమయాల్లో ట్రాఫిక్ ఆపేయడం చేస్తారు. బల్తాల్, పహల్గాం మార్గాల్లో వెళ్లే ప్రయాణికుల భద్రత కోసం వసతి, భద్రత, ఆహారం, వైద్య సదుపాయాల్ని ఏర్పాటు చేశారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న యాత్రికులకు శ్రీ అమర్‌నాథ్‌జీ దేవస్తాన బోర్డు ఇన్సూరెన్స్ కవరేజ్‌ను పెంచింది. రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం ప్రత్యేకంగా ప్రీమియం లేదా ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు.లిలిరిజిస్ట్రేషన్ చేసుకున్న యాత్రికులతోపాటు దేవస్థాన సిబ్బంది, అక్కడ పని చేసే కార్మికులు, అధికారులకు ఉచితంగానే వర్తిస్తుంది. యాత్ర మార్గంలో రెండు ప్రత్యేక ఆస్పత్రుల్ని ఏర్పాటు చేశారు. పూర్తి సామగ్రితో ఇవి పని చేస్తాయి. ఇందులో 70 వరకు బెడ్లు, 100 అంబులెన్సులు, 1,000 మంది వరకు సిబ్బంది అందుబాటులో ఉంటాయి. నిర్దిష్ట సమయానికి ముందుగానే భక్తులు కాశ్మీర్ చేరుకోవాలని బోర్డు సూచించింది. ఈ యాత్ర కోసం భారీ స్తాయిలో భద్రతా సిబ్బంది పని చేయనున్నారు. స్థానిక పోలీసులతోపాటు కేంద్ర బలగాలు కూడా భద్రతా సేవల్లో పాల్గొంటాయి.లిలి

# పదేళ్ల బాలికపై లైంగికదాడి. హత్య

### ఆరు గంటల్లో నిందితుడి అరెస్ట్‌లిలి

బలగం టీవీ, హైదరాబాద్

దేశ రాజధాని ఢిల్లీలో పదేళ్ల బాలికపై లైంగికదాడి చేసి హత్య చేసిన ఘటన కలకలం రేపింది. ఈ కేసులో నిందితుడైన క్యాబ్ డ్రైవర్‌ను పోలీసులు ఆరు గంటల్లోనే అరెస్టు చేశారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, దక్షిణ ఢిల్లీలోని సీడీఆర్ చౌక్ ప్రాంతంలో కుటుంబ సభ్యులతో కలిసి ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న పదేళ్ల బాలికను సోమవారం తెల్లవారుజామున ఓ క్యాబ్ డ్రైవర్ అపహరించాడు. అనంతరం బాలికను తన వాహనంలో గురుగ్రామ్ ప్రాంతానికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఆ తర్వాత బాలికను హత్య చేసి, ఆధారాలను చెరిపివేసే ప్రయత్నంలో గురుగ్రామ్-ఫరీదాబాద్ రహదారి సమీపంలోని అటవీ ప్రాంతంలో మృతదేహాన్ని పడవేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

బాలిక అదృశ్యమైనట్లు సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. వందలాది సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి నిందితుడిని గుర్తించారు. ఘటన జరిగిన ఆరు గంటల్లోనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

నిందితుడు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. బాలిక మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ఈ ఘటనపై పోక్సో చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# కేంద్ర మంత్రి పదవికి జార్జి కురియన్ రాజీనామా

### రాష్ట్రపతి ఆమోదంలిలి

బలగం టీవీ, హైదరాబాద్



కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జార్జి కురియన్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజ్యసభ సభ్యత్వ కాలం ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. కురియన్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించినట్లు రాష్ట్రపతి భవన్ మంగళవారం వెల్లడించింది. (శిూఝుంష్ట్రఖుఅఱ చీవఔంరిశీ1ర)

జార్జి కురియన్ రాజ్యసభ పదవీకాలం జూన్ 21తో ముగిసింది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఆయనను తిరిగి ఎగువ సభకు నామినేట్ చేయలేదు. దీంతో కేంద్ర మంత్రివర్గానికి ఆయన రాజీనామా సమర్పించారు. (శివీశీఅవఎశీఈతీశీశ్రీరిశీ2ర)

కురియన్ ఇప్పటివరకు కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖతో పాటు మత్స్య, పాడి, పశుపోషణ శాఖలలో సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సిఫారసు మేరకు రాష్ట్రపతి ఆయన రాజీనామాను తక్షణమే ఆమోదించినట్లు అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. (శిూఝుంష్ట్రఖుఅఱ చీవఔంరిశీ1ర)

కేంద్ర మంత్రివర్గంలో క్రైస్తవ సమాజానికి చెందిన ఏకైక మంత్రి జార్జి కురియన్ కావడం విశేషం. కేరళకు చెందిన బీజేపీ సీనియర్ నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.

మరోవైపు, కేంద్ర మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన ఊహాగానాల మధ్య కురియన్ రాజీనామా ప్రాధాన్యత సంతరించుకుంది. త్వరలో కేంద్ర కేబినెట్‌లో మార్పులు, చేర్పులు జరిగే అవకాశం ఉందన్న రాజకీయ చర్చలకు ఈ పరిణామం మరింత ఊతమిచ్చింది.

# చురుగ్గా నైరుతి రుతుపవనాలు

### తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో వర్షాల సూచనలిలి

బలగం టీవీ, హైదరాబాద్

గత కొన్ని రోజులుగా ఎండలు, ఉక్కపోతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు భారత వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. దేశంలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, తెలంగాణతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, బిహార్ రాష్ట్రాల్లోకి ప్రవేశించినట్లు వెల్లడించింది. మధ్య అరేబియా సముద్రంలో ఏర్పడిన అనుకూల వాతావరణ పరిస్థితుల కారణంగా రుతుపవనాలు వేగంగా విస్తరిస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో ఆయా రాష్ట్రాల్లో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

రానున్న రోజుల్లో గుజరాత్, మధ్యప్రదేశ్‌తో పాటు మరిన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు, రుతుపవనాల ప్రభావంతో ముంబయి, రాయ్‌గడ్ ప్రాంతాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ముంబయిలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, సముద్రం అల్లకల్లోలంగా మారే పరిస్థితులు ఉన్నాయని భారత వాతావరణ శాఖ పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో గంటకు 30 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. దక్షిణ మహారాష్ట్ర, గోవా తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరించారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నీటిమునిగే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ఆకస్మిక వరదల కారణంగా రహదారి, రైలు, విమాన రవాణా సేవలకు అంతరాయం కలిగే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు ట్రాఫిక్ సూచనలు పాటించాలని, నిర్మాణాల సమీపంలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఇదిలా ఉండగా, పశ్చిమ బెంగాల్‌లో కురుస్తున్న భారీ వర్షాలు జనజీవనాన్ని ప్రభావితం చేస్తున్నాయి. కోల్‌కతా నగరాన్ని మంగళవారం కుండపోత వర్షం ముంచెత్తింది. బలమైన గాలుల కారణంగా పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలగా, రహదారులు జలమయమయ్యాయి. దీంతో నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.

# "పెద్ది' సినిమా ఒక మట్టి కథ



చిరంజీవి

**బలగం టీవి, హైదరాబాద్**

"పెద్ది' సినిమాను ఇంత పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఇది అరుదైన సినిమా. చూసినంతసేపూ భావోద్వేగానికి లోనయ్యాను. ఆ పాత్రలు అనుభవించిన బాధని నేనూ అనుభవించాను. ఇది మట్టి కథ, మట్టి మనిషి కథ. ఆ జీవన విధానాలపై అవగాహన ఉన్నవాడు కాబట్టే బుచ్చిబాబు ఈ కథను అంతబాగా రక్తికట్టించగలిగాడు. పాత్రగా మారిపోయి అన్ని భావోద్వేగాలను తెరపై పలికించడం సామాన్యమైన విషయం కాదు. ఈ విషయంలో రామ్‌చరణ్‌ని చూసి తండ్రిగా గర్విస్తున్నా. తెరపై చరణ్ కనిపించలేదు. పెద్ది మాత్రమే కనిపించాడు. ఒక సంకల్పంతో, కఠోర శ్రమతో ముందుకెళ్లాడు కనుకే, తనకీ విజయం. తనలో పరిపూర్ణమైన నటుడ్ని చూశాను. అంతా నేషనల్ అవార్డు విన్నింగ్ పెర్ఫార్మెన్స్ అంటున్నారు. వస్తే ఆనందం. రాకపోయినా పర్లేదు. ప్రజల మెప్పుకు మించిన అవార్డు లేదు. 'గూండా' సినిమా టైమ్‌లో నా కష్టాన్ని చూసి మా నాన్న అనుభవించిన సంఘర్షణను 'పెద్ది' టైమ్‌లో నేనూ అనుభవించాను.

'పెద్ది'గా చరణ్ నటన చూసి పుత్రోత్సాహం పొందుతున్నాను' అని అతిథిగా విచ్చేసిన అగ్ర హీరో చిరంజీవి ఆనందం వెలిబుచ్చారు. రామ్‌చరణ్ హీరోగా రూపొందిన పానిండియా యాక్షన్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది'. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకటసతీశ్ కిలారు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 4న విడుదలై థియేటర్లలో ప్రదర్శితమవుతున్నది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ మీట్‌లో చిరంజీవి మాట్లాడారు.

రామ్‌చరణ్ మాట్లాడుతూ 'నాకెంతో సంతృప్తినిచ్చిన విజయం ఇది. ఇంతటి గొప్ప అనుభూతి నాకెప్పుడూ కలగలేదు. రామ్‌చరణ్‌ని మర్చిపోయి అంతా 'పెద్ది'నే గుర్తు పెట్టుకుంటారేమో అని భయమేస్తుంది. చివరికి మా అమ్మాయి క్లింకార కూడా నన్ను 'పెద్ది' అనే పిలుస్తున్నది. ఇంతటి అపూర్వమైన జ్ఞాపకాన్ని ఇచ్చిన బుచ్చిబాబుకి, మా టీమ్ మొత్తానికీ కృతజ్ఞతలు' అని తెలిపారు. ఇంకా అగ్ర దర్శకులు, సుకుమార్, అనిల్ రావిపూడితో పాటు చిత్రబృందమంతా పాల్గొన్నారు. ఈ సినిమా విజయం తనకు ఓ కొత్త అనుభూతిని ఇచ్చిందని, ప్రేక్షకులు చూపించిన ప్రేమ తన గుండెల్లో నిలిచిపోతుందని తెలిపారు. ఇంట్లో తన కుమార్తె క్లీంకార కూడా 'నాన్నా' అని పిలవడం మానేసి, 'ఏయ్ పెద్ది' అని పిలుస్తోందని చరణ్ భావోద్వేగంతో చెప్పారు. "ఈ సినిమా తర్వాత ప్రేక్షకులు రామ్ చరణ్‌ను మర్చిపోయి పెద్దన్ననే గుర్తుపెట్టుకుంటారేమోనని భయమేస్తోంది" అని చరణ్ సరదాగా వ్యాఖ్యానించారు. ఈ విజయం వెనుక ఉన్న ప్రతి ఒక్కరికీ రామ్ చరణ్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. "ఇంతటి అందమైన జ్ఞాపకాన్ని, అనుభూతిని ఇచ్చిన దర్శకుడు బుచ్చిబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు. ఎంతో వినయం కలిగిన బుచ్చిబాబును నాకు పరిచయం చేసిన నా గురువు, నాకెంతో ఇష్టమైన వ్యక్తి సుకుమార్‌కు జీవితాంతం రుణపడి ఉంటాను. నేను ఎప్పుడైనా డల్‌గా ఉన్నప్పుడు నాన్నగారితో కూడా పంచుకోలేని విషయాలను సుకుమార్ గారితో మాట్లాడతాను. నా జీవితంలో ఆయన ఒక అన్నయ్యలా ఉన్నందుకు చాలా సంతోషంగా ఉంది" అని చరణ్ పేర్కొన్నారు.

# ఆకట్టుకుంటున్న 'వసుదేవసుతం' ట్రైలర్

## నిధి కోసం పోరాటమే కథాంశం

**బలగం టీవి, హైదరాబాద్**

మాస్టర్ మహేంద్రన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న బహుభాషా చిత్రం 'వసుదేవసుతం' ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. భక్తి, యాక్షన్ అంశాల సమ్మేళనంగా రూపొందిన ఈ చిత్రాన్ని జులై 10న తెలుగు, తమిళం, హిందీ, ఒడియా భాషల్లో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. వైకుంఠ్ బోను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఒడిశాలోని ఓ పురాతన ఆలయం నేపథ్యంలో తెరకెక్కింది. పవిత్రమైన నిధిని రక్షించేందుకు, ధర్మాన్ని నిలబెట్టేందుకు ఓ యువకుడు దుష్ట శక్తులతో చేసే పోరాటమే కథాంశంగా రూపొందింది.

ఇటీవల విడుదలైన రెండు నిమిషాల ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. భక్తి భావాన్ని ప్రతిబింబించే దృశ్యాలతో ప్రారంభమైన ట్రైలర్ అనంతరం యాక్షన్ సన్నివేశాలతో ఉత్కంఠను రేకెత్తించింది. దేవుడి ఉనికిని ప్రశ్నిస్తే దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయనే సంభాషణలు, గరుత్మంతుడి విజువల్స్ ట్రైలర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ట్రైలర్ విడుదల కార్యక్రమంలో హీరో మహేంద్రన్ మాట్లాడుతూ, శ్రీకృష్ణుడి నేపథ్యంలో సాగే ఈ కథను ఎంతో శ్రద్ధతో తెరకెక్కించామని, చిత్రం ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. దర్శకుడు వైకుంఠ్ బోను మాట్లాడుతూ, "ఈ చిత్రంలో బలమైన సంభాషణలు, అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్ ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తాయి. ముఖ్యంగా చివరి 45 నిమిషాలు ప్రేక్షకులకు ప్రత్యేక అనుభూతిని కలిగిస్తాయి" అని తెలిపారు. రెయిన్‌బో సినిమాస్ బ్యానర్‌పై ధనలక్ష్మి బడార్ల నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంగీత దర్శకుడు మణిశర్మ స్వరాలు సమకూర్చారు. అంబికావాణి కథానాయికగా నటించగా, ఐశ్వర్య, రాజీవ్ కనకాల, జాన్ విజయ్, మైమ్ గోపీ, సురేష్ చంద్ర మీనన్, తులసి తదితరులు కీలక పాత్రలు పోషించారు.




# వైభవంగా టీఎఫ్‌సీసీ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డులు



## వచ్చే ఏడాది తొలి బహుమతి రూ.లక్ష: ప్రతాని రామకృష్ణ గౌడ్

**బలగం టీవి, హైదరాబాద్**

'టీఎఫ్‌సీసీ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డ్--2026' ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జ్యూరీ ఛైర్‌పర్సన్ ఇంద్రజ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఈ సందర్భంగా డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, ఈ ఏడాది ముందుగా ప్రకటించిన మొత్తానికి అదనంగా నగదు బహుమతులను పెంచినట్లు తెలిపారు. తొలి బహుమతిగా రూ.20 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15 వేలు, తృతీయ బహుమతిగా రూ.10 వేలు అందజేసినట్లు పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి బహుమతి మొత్తాలను మరింత పెంచనున్నట్లు వెల్లడించారు. మొదటి బహుమతిని రూ.లక్ష, రెండో బహుమతిని రూ.50 వేలు, మూడో బహుమతిని రూ.25 వేలకు పెంచనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో జర్నలిస్టులకు అవార్డులు ప్రదానం చేశారు. ప్రింట్ మీడియా విభాగంలో ఆంధ్రజ్యోతి పత్రికకు చెందిన వినాయకరావు ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకోగా, మన తెలంగాణకు చెందిన భూషణ్ ఉత్తమ ఫొటో జర్నలిస్టుగా ఎంపికయ్యారు. ఎలక్ట్రానిక్ మీడియా విభాగంలో ఈటీవీ-2కు చెందిన సతీష్, ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెల్ విభాగంలో మా టీవీకి చెందిన రఘు అవార్డులు అందుకున్నారు. షార్ట్ ఫిలింల విభాగంలో 'శీనుగాడి సైకిల్ స్టోరీ' ఉత్తమ చిత్రంగా ఎంపిక కాగా, 'సైబర్ స్లేవరీ' ద్వితీయ బహుమతి, 'మాతృదేవోభవ' తృతీయ బహుమతిని దక్కించుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీఎఫ్‌సీసీ వైస్ ప్రెసిడెంట్ గురురాజ్, నరసింహ, సుభాష్‌రెడ్డి, రష్మి ఠాకూర్, షరీఫ్, అక్సా ఖాన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# 'చెన్నై లవ్ స్టోరీ' మ్యూజికల్ ఫెస్ట్

## విడుదలైన 'జిగితార' థర్డ్ సింగిల్

**బలగం టీవి, తిరుపతి**

హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న 'చెన్నై లవ్ స్టోరీ' చిత్ర మ్యూజికల్ ఫెస్ట్ తిరుపతిలో ఘనంగా జరిగింది. భారీ సంఖ్యలో అభిమానులు, సినీ ప్రేమికులు హాజరైన ఈ కార్యక్రమంలో చిత్రంలోని మూడో పాట 'జిగితార'ను చిత్రబృందం విడుదల చేసింది. మ్యూజిక్ డైరెక్టర్ మణిశర్మ స్వరపరిచిన పాటలు కార్యక్రమానికి హాజరైన వారిని అలరించాయి. ప్రత్యేకంగా ప్రదర్శించిన 'జిగితార' గీతం ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంది. ఈ సందర్భంగా దర్శకుడు రవి నంబూరి మాట్లాడుతూ, "జిగితార పాట సినిమా ప్రారంభమైన 30 నిమిషాల తర్వాత వస్తుంది. ఈ పాట మా చిత్ర బృందానికి ఎంతో ప్రత్యేకమైనది" అని తెలిపారు. చిత్ర కథా రచయిత, నిర్మాత సాయి రాజేష్ మాట్లాడుతూ, "తిరుపతి ఎంత అందంగా ఉంటుందో, మా 'చెన్నై లవ్ స్టోరీ' కూడా అంతే అందమైన చిత్రం. ఈ సినిమా ప్రేక్షకులకు ప్రత్యేక అనుభూతిని అందిస్తుంది" అని అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, "ఈ చిత్రంలోని అనేక సన్నివేశాలు ప్రేక్షకులకు చాలా కాలం గుర్తుండిపోతాయి. సాయి రాజేష్ కథ చెప్పినప్పుడు ఎంతో హృదయానికి హత్తుకునేలా అనిపించింది. 'చెన్నై లవ్ స్టోరీ' తప్పకుండా బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధిస్తుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నిర్మాత ఎస్‌కేఎన్, నటి శ్రీగౌరి ప్రియ, ధీరజ్ మొగిలినేని, సంగీత దర్శకుడు మణిశర్మ తదితరులు పాల్గొన్నారు. చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో ప్రకటించనున్నట్లు చిత్రబృందం తెలిపింది.






# మా ఇంటి బంగారం'పై చిరంజీవి ప్రశంసలు

**బలగం టీవి, హైదరాబాద్**

సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రంపై మెగాస్టార్ చిరంజీవి ప్రశంసలు కురిపించారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో చిత్ర బృందాన్ని అభినందించిన ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. 'మా ఇంటి బంగారం' చిత్రం తనను ఎంతో ఆకట్టుకుందని చిరంజీవి పేర్కొన్నారు. ఉమ్మడి కుటుంబ నేపథ్యానికి యాక్షన్, భావోద్వేగాలను మేళవిస్తూ దర్శకురాలు నందిని రెడ్డి చిత్రాన్ని ఆసక్తికరంగా తెరకెక్కించారని ప్రశంసించారు. ముఖ్యంగా చీరకట్టులో సమంత చేసిన యాక్షన్ సన్నివేశాలు ఎంతో ప్రభావవంతంగా ఉన్నాయని కొనియాడారు. అయితే, తన సందేశం చివరలో "జీవితంలో కొత్త అధ్యాయాన్ని ఆహ్వానిస్తున్న సమంత-రాజ్ దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలు" అని చిరంజీవి పేర్కొన్నారు. ఈ వ్యాఖ్య ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీసింది.

'కొత్త అధ్యాయం' అనే పదబంధాన్ని సమంత వ్యక్తిగత జీవితానికి అన్వయిస్తూ పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే సమంత లేదా ఆమె కుటుంబ సభ్యుల నుంచి దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో ఈ అంశంపై వస్తున్న ప్రచారానికి అధికారిక ధ్రువీకరణ లేదని సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. మెగాస్టార్ ప్రశంసలకు సమంత స్పందిస్తూ, "మీ వంటి లెజెండరీ వ్యక్తి నుంచి అభినందనలు అందుకోవడం ఒక కల నిజమైనట్లుగా ఉంది. మా సినిమా మీకు నచ్చడం ఎంతో ఆనందంగా ఉంది" అని సోషల్ మీడియా ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా, చిరంజీవి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సమంత వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఊహాగానాలు మరోసారి తెరపైకి వచ్చాయి. అయితే దీనిపై సంబంధిత వర్గాల నుంచి అధికారిక ప్రకటన వెలువడే వరకు ప్రచారాలను ధ్రువీకరించలేమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# ఐసీసీ కొత్త మార్గదర్శకాలకు దీపిక ప్రశంసలు

## మహిళా క్రికెటర్లకు చారిత్రాత్మక నిర్ణయమని వ్యాఖ్య

**బలగం టీవి, హైదరాబాద్**

మహిళా క్రికెటర్ల కోసం అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) రూపొందించిన నూతన మార్గదర్శకాలను బాలీవుడ్ నటి దీపికా పదుకొణె ప్రశంసించారు. ప్రసవానంతరం మహిళా క్రీడాకారిణులు తిరిగి మైదానంలోకి అడుగుపెట్టేందుకు అనుకూలంగా రూపొందించిన ఈ నిబంధనలను ఆమె మహిళా క్రీడారంగంలో ఒక చారిత్రాత్మక ముందడుగుగా అభివర్ణించారు.

ప్రస్తుతం రెండోసారి గర్భవతిగా ఉన్న దీపికా పదుకొణె, ఈ మార్గదర్శకాలకు సంబంధించిన వార్తను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పంచుకుంటూ ఐసీసీ నిర్ణయానికి మద్దతు తెలిపారు. ఇంగ్లాండ్‌లో జరుగుతున్న మహిళల టీ20 ప్రపంచకప్ సందర్భంగా ఐసీసీ 'రిటర్న్ టు ప్లే పోస్ట్ ప్రెగ్నెన్సీ గైడ్‌లైన్స్'ను విడుదల చేసింది. గర్భధారణ నుంచి ప్రసవానంతర దశ వరకు మహిళా క్రికెటర్లు తిరిగి అత్యున్నత స్థాయి క్రికెట్‌లోకి రావడానికి అవసరమైన వైద్య, శారీరక, మానసిక సహకారాన్ని ఈ మార్గదర్శకాలు అందించనున్నాయి. ప్రసవానంతర ఆరోగ్య పరిస్థితి, వైద్య పరీక్షలు, ఫిట్‌నెస్ శిక్షణ, మానసిక ఆరోగ్య సహాయం వంటి అంశాలను దశలవారీగా పర్యవేక్షించే విధంగా ఈ మార్గదర్శకాలను రూపొందించారు.

ఈ సందర్భంగా ఐసీసీ చైర్మన్ జై షా మాట్లాడుతూ, "తల్లితనం కోసం మహిళా క్రీడాకారిణులు తమ కెరీర్‌ను త్యాగం చేయాల్సిన పరిస్థితి ఉండకూడదు. దేశం తరపున ఆడాలా, లేక అమ్మతనాన్ని ఎంచుకోవాలా అనే సందిగ్ధ పరిస్థితి క్రీడాకారిణులకు ఎదురుకాకూడదు" అని పేర్కొన్నారు. కొత్త నిబంధనల ప్రకారం ప్రతి క్రీడాకారిణికి ప్రత్యేక కేస్ మేనేజర్‌ను నియమించడం, శిక్షణలో సౌలభ్యం కల్పించడం, మానసిక ఆరోగ్య నిపుణుల సహాయం అందించడం, అవసరమైన చోట్ల శిశు సంరక్షణ సదుపాయాలు కల్పించడం వంటి అంశాలను ఐసీసీ సిఫార్సు చేసింది. మహిళా క్రీడాకారిణుల కెరీర్ కొనసాగింపుకు దోహదపడే ఈ నిర్ణయాన్ని పలు వర్గాలు స్వాగతిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఐసీసీ తీసుకున్న నిర్ణయాన్ని దీపికా పదుకొణె కూడా అభినందించారు.



# ఏబీవీపీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ విజయవంతం

## ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు అక్కేం నాగరాజు

**బలగం, టీవీ ఇల్లంతకుంట**

రాష్ట్ర వ్యాప్తంగా ఏబీవీపీ పిలుపు మేరకు ఇల్లంతకుంట లో పాఠశాలల బంద్ విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకుడు అక్కేం నాగరాజు మాట్లాడుతూలి 27,000 ల ప్రభుత్వ స్కూళ్లలో 23,000 ల స్కూళ్లను మూసివేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో విచ్చలవిడి ఫీజుల దోపిడిని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో 25% సీట్లను పేద విద్యార్థులకు కేటాయించే విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ఖాళీగా ఉన్న మండల జిల్లా పోస్టులతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే యూనిఫామ్స్ వెంటనే అందించాలన్నారు. గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలి. ఫుడ్ పాయిజన్ కి తావులేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ స్కూళ్ళలో "బ్రేక్ ఫాస్ట్" స్కీమ్ తక్షణమే అమలు చేసి ప్రైవేట్ స్కూల్ మేనేజ్ మెంట్ల ఆధ్వర్యంలో నడుస్తున్న బుక్స్, యూనిఫామ్స్ విక్రయాలను నిషేధించాలన్నారు.ఈ కార్యక్రమం లో మంద వంశీ, పర్శరాములు, అజయ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు

# పేద విద్యార్థులకు అండగా స్ఫూర్తి ఫౌండేషన్..

## -127 మందికి నోట్ బుక్స్ పంపిణీ

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**

సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 127 మంది విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలను ఫౌండేషన్ ప్రతినిధులు పంపిణీ చేశారు. తమ విద్యార్థులకు విద్యా సామగ్రిని అందించి ప్రోత్సహిస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యుల కృషిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు కోమాకుల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి శ్రీపతి కాశీరాంలు మాట్లాడుతూ, విద్యార్థులందరూ పంపిణీ చేసిన పుస్తకాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మంచి వ్యక్తులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు. .

# సహజ వ్యవసాయ పద్ధతులు పాటించాలి..



- రైతులు పంట మార్పిడి చేయాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్

**బలగం టీవీ, వీర్నపల్లి:**

సహజ వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, రైతులు ఆ వైపు మళ్ళాలని,సహజ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు సిబ్బంది ఉన్నారని, రైతులకు వ్యవసాయ అధికారులు సహకారం అందిస్తారని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాల కింద ఈ నెల 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకునిర్వహించనున్న విత్తన మేళా లో భాగంగా వీర్నపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. పలువురు రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. రైతు వేదిక ఆవరణలో మొక్క నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం, హాస్టళ్లలో సన్న బియ్యం వినియోగిస్తున్నారని,రేషన్ షాప్ లలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో స్వల్పకాలం పంటలు వేయాలని సూచించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ సూచించిన బీపీటీ 5204, కే ఎస్ ఎం 7715, జై శ్రీ రామ్,ఆర్ ఎన్ ఆర్ 15048, డబ్ల్యు జీ ఎల్ 44, కే ఎస్ ఎం 1638,హెచ్ ఎంటీ సోన సన్న వడ్లు సాగు చేయాలని తెలిపారు. లైసెన్స్ ఉన్న షాప్ ల నుంచి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని,రసీదు పొందాలని సూచించారు. దానిని జాగ్రత్తగా భద్రపర్చాలని అన్నారు .ప్రత్యామ్నాయ పంటల సాగు కింద ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. 30 ఏండ్ల వరకు దిగుబడి వస్తుందని, సబ్సిడీపై మొక్కలు, బిందు సేద్యం పరికరాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు.ఆయిల్ పామ్ మొక్కలు నాటిన మూడు ఏండ్ల తర్వాత దిగుబడి వస్తుందని, అంతర పంటలు సాగు చేయవచ్చని, అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, మండల ప్రత్యేక అధికారి క్రాంతి, తహసీల్దార్ నారాయణరెడ్డి, సర్పంచ్ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**

వీర్నపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అక్కడి నుంచి కిచెన్ లోకి వెళ్లి బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు.మెనూ చార్ట్ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నారో పరిశీలించారు. స్టోర్ రూమ్ లో పప్పులు, నూనె, నెయ్యి, ఇతర పదార్థాల నాణ్యత, గడువు తేదీని తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నిల్వకు సంబంధించి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు కచ్చితంగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఆదేశించారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు.ఈ పరిశీలనలో మండల ప్రత్యేక అధికారి క్రాంతి, తహసీల్దార్ నారాయణ రెడ్డి, సర్పంచ్ జ్యోత్స్న తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ సమాచారాన్ని పోలీసులకు అందించాలి

**యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా మారడానికి ముందుకు రండి**

**మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే విద్యార్థులకు బంగారు భవిష్యత్**

**ఎల్లారెడ్డిపేట ఎస్సై 2 రజాక్**

**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట**

జూన్ 22 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా,జూన్ 26న నిర్వహించనున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ఇంటర్నేషనల్ డే సందర్భంగా రాజన్న సిరిసిల్ల ఎస్పీ ఆదేశాల మేరకు మంగళ వారం దుమాల గ్రామంలోని ఏకలవ్య మోడల్ స్కూల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్సై రజాక్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు మొదట్లో ఆకర్షణీయంగా కనిపించినప్పటికీ, తరువాత అవి వ్యసనంగా మారి వ్యక్తి ఆరోగ్యం, భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాల వల్ల శారీరక,మానసిక సమస్యలు తలెత్తడంతో పాటు కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటాయని ఎస్ ఐ తెలిపారు.అందువల్ల విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.పాఠశాల ప్రాంగణాల్లో మాదకద్రవ్యాలకు సంబంధించిన కార్యకలాపాలకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలని,అలాగే సమాజంలో ఎక్కడైనా ఇటువంటి సంఘటనలు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కష్టపడి పనిచేయాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర శ్రమతోనే ఉన్నతాధికారులు, క్రీడాకారులు, కళాకారులు, నాయకులుగా ఎదగగలరని అన్నారు.లక్ష్యంపై దృష్టి సారించి కృషి చేస్తే ప్రతి విద్యార్థి జీవితంలో విజయాన్ని సాధించగలడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట కానిస్టేబుల్ అరవిందు, బాబయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాలు శుభ్రంగా ఉండాలి



**-విద్యార్థులు 100 శాతం హాజరు అయ్యేలా చూడాలి**

**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం, విద్యార్థుల హాజరు, పరిశుభ్రత తదితర అంశాలపైఅదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ గురుకులాలు, గురుకుల విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ విద్యాలయాల జిల్లా బాధ్యులు, జిల్లా విద్యాధికారి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి పాఠశాల, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో తప్పనిసరిగా ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. దీని కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు జాగ్రత్తగా భద్రపర్చాలని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలు సరఫరా చేయాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాలు పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. దీని పై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు. అన్ని విద్యాలయాల్లో విద్యార్థులు 100 శాతం హాజరు అయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం విద్యా బోధన చేయాలని తెలిపారు. గతంలో నియమించిన ప్రత్యేక అధికారులు షెడ్యూల్ ప్రకారం తమ పరిధిలోని పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో తనిఖీ చేయాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, డీటీడబ్ల్యుఓ సంగీత, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అయేషా తలత్, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాళ్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**బాల్య వివాహాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి**

జిల్లా సంక్షేమ శాఖ అధికారులు బాల్య వివాహాలతో కలిగే నష్టాలపై విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సఖి కేంద్రం, పోషకాహార లోపం, హెల్ప్ లైన్ నెంబర్లు వినియోగించుకోవడం, సంక్షేమ శాఖ, తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, ఇతర అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. 1098, 181,

అంగన్వాడి హెల్ప్ లైన్ 1515, వృద్ధుల హెల్ప్ లైన్ 14567,దివ్యాంగుల హెల్ప్ లైన్ 155326 హెల్ప్ లైన్ సేవలు వినియోగించు కోవాలని సూచించారు. సఖి కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో పోషకాహార లోపం ఉన్న బాల,బాలికలను గుర్తించాలని, వారికి ప్రత్యేక వైద్య సేవలు, పోషకాహారం పకడ్బందీగా అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలతో కలిగే నష్టాలపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విద్యాలయాల్లో విద్యార్థులు డ్రాప్ ఔట్ లేకుండా చూడాలని సూచించారు. బాలల సంరక్షణ కేసులపై సమీక్ష చేశారు.సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గొప్ప విద్యావేత్త జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**బలగం టీవీ, బోయినిపల్లి;**

భారతదేశ ఐక్యత మరియు సమగ్రత కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన, దృఢమైన జాతీయవాద ఆలోచనాపరుడు, గొప్ప విద్యావేత్త, జనసంఘ్ వ్యవస్థాపకుడు మరియు నాలాంటి కోట్ల మంది కార్యకర్తలకు నిరంతర మార్గదర్శకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ నేతృత్వంలో మహనీయుని చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పరశురామ్ మాట్లాడుతూ: భారతీయ జనసంఘం అనే వాస్తవమైన సైద్ధాంతిక రాజకీయ పథాన్ని కనుగొనడానికి స్వతంత్ర భారత రాజకీయాలకు ఒక నూతన దిశను,నూతన లక్ష్యాన్ని ప్రసాదించిన ఆ మెరుపే "డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ" అని కొనియడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహచారి, మాజీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ సీనియర్ నాయకులు అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిలు రాజేంద్రప్రసాద్, మెరుపుల గంగాధర్ గౌడ్, మండల కార్యదర్శి పెంచాల మహేశ్, యువ మోర్చా మండల అధ్యక్షులు మిరియాల శరత్ చంద్రరెడ్డి, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు తిప్పర వేణి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బోగోజి గంగాధర్ చారి,స్వామి కుమార్, చిలుముల రమేష్, చంద్రయ్య, వినయ్,రజనీకాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీర్నపల్లి మండల కేంద్రంలో కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమం

**బలగం టివి, వీర్నపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సూచన మేరకు ఈ నెల 27, 28, 29, 30 తేదీలలో నిర్వహించనున్న కేసీఆర్ కంటి వెలుగు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మరియు కొండూరు సంకేత్ రావు మంగళవారం తెలిపారు. ప్రజల ఆరోగ్య సంక్షేమమే లక్ష్యంగా, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు తప్పనిసరిగా హాజరై ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. "ప్రజల కళ్లలో వెలుగు నింపడమే కేసీఆర్ గారి సంకల్పం -- ఆ సంకల్పాన్ని ప్రతి ఇంటికి చేరవేయడం మన బాధ్యత" అని తోట ఆగయ్య తెలిపారు. కంటి వెలుగు -- ప్రజల ఆరోగ్యానికి భరోసా కేసీఆర్ ఆలోచన -- ప్రజల కళ్లలో వెలుగుల వీర్నపల్లి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీర్నపల్లి మండల నాయకులు రాజిరెడ్డి, మల్లేశం యాదవ్, మాజీ ఎంపిటిసి అరుణ్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు



## అర్హులైన వారందరికీ చేనేత జౌళి శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వాలి..

**-జూలై 1న చేనేత జౌళి శాఖ ఆఫీస్ ముందు దరఖాస్తుదారులతో ధర్నా**

**-పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూశం రమేష్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**

అర్హులైన వారందరికీ చేనేత జౌళి శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వాలని సి ఐ టి యూ - పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూశం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం సిరిసిల్ల పట్టణంలో ని బి.వై. నగర్ లోని కామ్రేడ్అమృత్ లాల్ శుక్ల కార్మిక భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మూశం రమేష్ ,జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ మరియు అనుబంధ పరిశ్రమలలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులందరికీ చేనేత జౌళి శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.చేనేత పెన్షన్ కు దరఖాస్తు చేసుకోవాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరిగా అవసరం ఉంటుంది కానీ చాలామంది కార్మికులకు గుర్తింపు కార్డులు లేకపోవడం వలన చేనేత పెన్షన్ కు అర్హులై కూడా దరఖాస్తు పెట్టుకోలేక నష్టపోతున్నారని అన్నారు.సంబంధిత అధికారులకు , ప్రజాప్రతినిధులకు అర్హులైన కార్మికులందరికీ ప్రభుత్వం చేనేత జౌళి శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వాలని అనేకసార్లు తెలియజేసినప్పటికీ గుర్తింపు కార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారని అన్నారు. సి ఐ టి యూ

ఆధ్వర్యంలో అర్హులైన కార్మికులందరికీ చేనేత జౌళి శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వాలని పోరాటం ప్రారంభించడం జరుగుతుందని, అందులో భాగంగానే జూన్ 24 నుండి జూన్ 30 వరకు సిరిసిల్ల పట్టణం బి.వై. నగర్ లోని - సి ఐ టి యూ జిల్లా కార్యాలయంలో అర్హులైన కార్మికులందరితో దరఖాస్తులు నమోదు చేసుకొని, జూలై 1 న దరఖాస్తు దారులు అందరితో చేనేత జౌళి శాఖ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ మరియు అనుబంధ పరిశ్రమలలోని అన్ని విభాగాలలో పనిచేస్తూ కూడా చేనేత జౌళి శాఖ గుర్తింపు కార్డులు లేనటువంటి కార్మికులందరూ జూన్ 30 లోపు దరఖాస్తులు నమోదు చేసుకుని జూలై 1న ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని చేనేత జౌళి శాఖ కార్డు కొరకు దరఖాస్తు చేసుకునే కార్మికులు ఆధార్ కార్డు జిరాక్స్ , (2) ఫోటోలు , పనిచేస్తున్న యజమాని వివరాలు తీసుకొని వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్ , సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయంగా ఎదుర్కోలేకే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై ఆరోపణలు..

**- ప్రజా నాయకుడి ప్రతిష్టను దెబ్బతీయాలన్న కుట్రలు ఫలించవు: బొల్లి కుమార్..**

**బలగం టీవీ , వేములవాడ**



రాజకీయంగా ఎదుర్కోలేకనే వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై ప్రతిపక్ష పార్టీలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని బొల్లి కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా బొల్లి కుమార్ మాట్లాడుతూ... ఆది శ్రీనివాస్ సామాన్య కుటుంబం నుంచి వచ్చి ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ఈ స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న నాయకుడిపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన ధాన్యం అక్రమ రవాణా కేసుతో ఆది శ్రీనివాస్‌కు ఎలాంటి సంబంధం లేకపోయినా కావాలనే ఆయన పేరును ఈ వ్యవహారంలోకి లాగేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఒక వ్యక్తికి కాంగ్రెస్‌తో సంబంధం ఉందనే కారణంతో ప్రభుత్వ విప్‌ను ఆ కేసుతో ముడిపెట్టడం సరైంది కాదని స్పష్టం చేశారు. చట్టం ముందు ఎవరూ అతీతులు కారని, ఎవరైనా తప్పు చేసి ఉంటే దర్యాప్తు సంస్థలు తమ పని తాము చేసుకుంటాయని అన్నారు. అయితే రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజాప్రతినిధులపై తప్పుడు ప్రచారం చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ప్రజల్లో ఆది శ్రీనివాస్‌కు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక కొందరు దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని, అసత్యాలు ఎప్పటికీ సత్యాలుగా మారవని బొల్లి కుమార్ పేర్కొన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, నిజం చివరకు గెలుస్తుందని అన్నారు.



## రజక సంఘం ధోబీ ఘాట్ కమ్యూనిటీ హాల్ మంజూరుకు ఎమ్మెల్యేకు వినతి

**బలగం టీవీ, బోయినిపల్లి;**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామ రజక సంఘ అభివృద్ధి కోసం ధోబీ ఘాట్ మరియు రజక సంఘ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని కోరుతూ బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొన్మనబోయిన సువీన్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున క్యాంపు కార్యాలయంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రజక సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ: గ్రామంలోని రజక కుటుంబాలు ఎన్నో సంవత్సరాలుగా సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ధోబీ ఘాట్ నిర్మాణం చేపడితే తమ వృత్తిని మరింత సౌకర్యవంతంగా కొనసాగించేందుకు అవకాశం ఉంటుందని, అలాగే కమ్యూనిటీ హాల్ మంజూరైతే సంఘ సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు మైలారం లచ్చయ్య, ఉపాధ్యక్షులు సట్ట వెంకటేష్, క్యాషియర్ గంగాధర మల్లయ్య, కార్యదర్శి లింగంపల్లి దేవయ్య, మైలారం మల్లయ్య, వెంకటేష్, సభ్యులు, గ్రామ పెద్దలు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఏబీవీపీ బంద్ విజయవంతం

**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట**

ప్రభుత్వ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం, అలాగే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఎల్లారెడ్డిపేట మండలంలో విజయవంతమైంది. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి బదులుగా వేలాది పాఠశాలలను మూసివేసే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తోంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, అవసరమైన ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని, మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించి, విద్యార్థులకు నాణ్యమైన వసతి, భోజనం, రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం అల్పాహారం (టిఫిన్) అందించే కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేయడం, పాఠశాలల ద్వారానే పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి విద్యాసంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ పెండ్యాల శివ మరియు ఏబీవీపీ కార్యకర్తలు, కృష్ణ, శివప్రసాద్, ఆకాష్ , భరత్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడిగా కిరణ్ నాయక్

**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కిరణ్ నాయక్ ను భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షునిగా రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు రవి నాయక్ నియమించారు. నియామకానికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి అలాగే జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి కి కిరణ్ నాయక్ ధన్యవాదాలు తెలియజేశారు. అంకితభవంతో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న కిరణ్ నాయకులు జిల్లా అధ్యక్షుడిగా నియమించడం అభినందనీయమని పలువురు బిజెపి నాయకులు తెలియజేశారు. నాపై నమ్మకంతో గిరిజన మోర్చాను అప్పగించిన నాయకులకు నమ్మకంగా ఉంటూ గిరిజన సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని కిరణ్ నాయక్ తెలియజేశారు.

# పద్మశ్రీ పురస్కారం అందుకున్న రోహిత్ శర్మ



**బలగం టీవీ, హైదరాబాద్**

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మకు దేశ నాలుగో అత్యున్నత పౌర పురస్కారం లిలిపద్మశ్రీలిలి లభించింది. మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన పురస్కార ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర మంత్రులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, అవార్డు గ్రహీతలు హాజరయ్యారు. రోహిత్ శర్మ కుటుంబ సభ్యులు కూడా వేడుకలో పాల్గొన్నారు. అవార్డు స్వీకరణ సమయంలో ఆయన సతీమణి రితికా సజ్దే ఆనందం వ్యక్తం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రికెట్ రంగంలో దేశానికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా రోహిత్‌కు పద్మశ్రీ పురస్కారం లభించింది. ఇప్పటికే ఆయన దేశ అత్యున్నత క్రీడా పురస్కారం ఖేల్‌రత్నను కూడా అందుకున్నారు.

### వన్డేలపైనే దృష్టి

అంతర్జాతీయ టీ20లు, టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. 2027 వన్డే ప్రపంచకప్‌ను లక్ష్యంగా పెట్టుకుని సన్నద్ధమవుతున్నారు. ఇటీవల అఫ్గానిస్థాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో ఆయన ఆకట్టుకునే ప్రదర్శన చేశారు. ఇంగ్లండ్ పర్యటనలో జరిగే వన్డే సిరీస్‌తో మళ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో బరిలోకి దిగనున్నారు.

### 65 మందికి పద్మ పురస్కారాలు

రాష్ట్రపతి భవన్‌లో జరిగిన రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవంలో మొత్తం 65 మంది ప్రముఖులను సత్కరించారు. వీరిలో ఇద్దరికి పద్మవిభూషణ్, ఏడుగురికి పద్మభూషణ్, 56 మందికి పద్మశ్రీ పురస్కారాలు ప్రదానం చేశారు.

సినీ, వైద్య, సాహిత్య, క్రీడా తదితర రంగాల్లో విశేష సేవలు అందించిన పలువురు ప్రముఖులు ఈ పురస్కారాలకు ఎంపికయ్యారు. మలయాళ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ పురస్కారం లభించగా, వైద్య నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడుకు కూడా పద్మభూషణ్ అవార్డు దక్కింది. తెలుగు సినీ రంగానికి చెందిన మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌తో పాటు నటుడు ఆర్. మాధవన్‌కు పద్మశ్రీ పురస్కారాలు లభించాయి. దేశ అభివృద్ధికి, తమ తమ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గౌరవిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది పద్మ పురస్కారాలను ప్రదానం చేస్తోంది.

# హైదరాబాద్ ఈ ఛాంపియన్స్‌కు ఘన విజయం



**బలగం టీవీ, హైదరాబాద్**

టీజీ20 లీగ్--2026లో హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ జట్టు విజయంతో శుభారంభం చేసింది. పాలమూరు స్ట్రైకర్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో సమష్టి ప్రదర్శనతో ఆకట్టుకున్న హైదరాబాద్ జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత ప్రత్యర్థిని 141 పరుగులకే కట్టడి చేసిన హైదరాబాద్, అనంతరం లక్ష్యాన్ని 15.4 ఓవర్లలోనే ఛేదించింది.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాలమూరు స్ట్రైకర్స్‌కు ఓపెనర్లు శుభారంభం అందించారు. విఘ్నేశ్‌రెడ్డి దూకుడుగా ఆడగా, చైతన్యరెడ్డి 5 పరుగులు చేసి యశ్వీర్ గౌడ్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. అనంతరం విఘ్నేశ్‌రెడ్డి (30), రోహిత్ రాయుడు (35), ప్రతీక్ పవార్ (30) నిలకడగా ఆడినా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. హైదరాబాద్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో పాలమూరు 19.4 ఓవర్లలో 141 పరుగులకు ఆలౌటైంది. అజయ్‌దేవ్ గౌడ్ నాలుగు వికెట్లతో రాణించగా, యశ్వీర్ గౌడ్, ప్రణవ్ వర్మ తలో రెండు వికెట్లు తీశారు. శ్రీనికేత్ ఒక వికెట్ సాధించాడు.

142 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. సాయి వికాస్‌రెడ్డి ఒక పరుగు మాత్రమే చేసి వెనుదిరిగాడు. అయితే కెప్టెన్ అభిరథ్‌రెడ్డి దూకుడుగా ఆడుతూ 13 బంతుల్లో 35 పరుగులు చేసి జట్టుకు వేగవంతమైన ఆరంభాన్ని అందించాడు. అతని ఇన్నింగ్స్‌లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. అభిరథ్, యశ్వీర్ గౌడ్ ఔటవడంతో హైదరాబాద్ 55 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో అన్విత్‌రెడ్డి, గడుగు గణేశ్ జట్టును ఆదుకున్నారు. ఇద్దరూ ఒత్తిడికి లొంగకుండా అద్భుత భాగస్వామ్యం నెలకొల్పారు. అన్విత్‌రెడ్డి 42 బంతుల్లో 53 పరుగులతో అజేయంగా నిలవగా, గడుగు గణేశ్ 30 బంతుల్లో 50 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇద్దరూ నాలుగో వికెట్‌కు అజేయ భాగస్వామ్యం నెలకొల్పడంతో హైదరాబాద్ 15.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. బ్యాటింగ్‌లో కీలక ఇన్నింగ్స్ ఆడిన అన్విత్‌రెడ్డికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ మూడు విభాగాల్లోనూ సమష్టిగా రాణించిన హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ లీగ్‌లో విజయంతో బోణీ కొట్టింది.

# న్యూజిలాండ్‌కు వరుసగా రెండో విజయం..




## సెమీస్ ఆశలు సజీవం

## మహిళల టీ20 వరల్డ్‌కప్‌లో స్కాట్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో కివీస్ విజయం

**బలగం టీవీ, హైదరాబాద్**

ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న మహిళల టీ20 వరల్డ్‌కప్‌లో గ్రూప్–బీలో న్యూజిలాండ్ జట్టు వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసి సెమీఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. మంగళవారం కౌంటీ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

132 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. కేవలం 26 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే ఇజా షార్ప్ (62), బ్రూక్ హల్లిడే (41 నాటౌట్) అద్భుతంగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చారు.

నాలుగో వికెట్‌కు ఈ ఇద్దరూ శతక భాగస్వామ్యాన్ని నమోదు చేసి స్కాట్లాండ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. ఫలితంగా న్యూజిలాండ్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించి నాలుగు పాయింట్లతో గ్రూప్–బీలో మూడో స్థానంలో నిలిచింది.

### పేసర్ల ధాటికి కివీస్ టాప్ ఆర్డర్ కుప్పకూలింది

లక్ష్య ఛేదనలో స్కాట్లాండ్ బౌలర్లు ఆరంభంలోనే కివీస్‌కు షాక్ ఇచ్చారు. క్యాథరిన్ బ్రైసీ మేలియా కేర్ (2), ఇసబెల్లా గేజ్ (16)లను ఔట్ చేయగా, రాచెల్ స్లేటర్ సోఫీ డెవినె (1)ను పెవిలియన్‌కు పంపింది. అయితే షార్ప్, హల్లిడే జోడీ ఇన్నింగ్స్‌ను చక్కదిద్ది జట్టుకు కీలక విజయాన్ని అందించింది.

### కార్టర్ పోరాటం వృథా

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 131 పరుగులు చేసింది. ఓపెనర్ డార్సే కార్టర్ 72 పరుగులతో అజేయంగా నిలిచి ఒంటరి పోరాటం చేసింది. అయితే మరో ఎండ్‌లో ఆమెకు సహకారం అందలేదు. న్యూజిలాండ్ బౌలర్లలో మేలియా కేర్ 3 వికెట్లు తీసి మ్యాచ్‌లో కీలక పాత్ర పోషించింది. సోఫీ డెవినె రెండు వికెట్లు పడగొట్టింది. ముఖ్యంగా 19వ ఓవర్లో మేలియా కేర్ రెండు వికెట్లు తీసి ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా స్కాట్లాండ్ స్కోరును నియంత్రించింది.

# ప్రపంచ నంబర్‌వన్ టీ20 బౌలర్‌గా శ్రీచరణి




**బలగం టీవీ, హైదరాబాద్**

భారత మహిళల క్రికెట్ జట్టు స్పిన్నర్, తెలుగు తేజం శ్రీచరణి చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన మహిళల టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఆమె ప్రపంచ నంబర్‌వన్ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ ఘనత సాధించిన తొలి తెలుగు మహిళా క్రికెటర్‌గా శ్రీచరణి గుర్తింపు పొందింది.

ఇంగ్లండ్‌కు చెందిన స్పిన్నర్ లిన్సే స్మిత్‌ను అధిగమించి శ్రీచరణి అగ్రస్థానాన్ని అందుకుంది. గతేడాది జూన్ 28న ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేసిన ఆమె, ఏడాది వ్యవధిలోనే ప్రపంచ నంబర్‌వన్ బౌలర్‌గా ఎదగడం విశేషం.

### ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన

ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్--2026లో శ్రీచరణి అద్భుత ప్రదర్శన కనబర్చింది. ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లు ఆడిన ఆమె మొత్తం 10 వికెట్లు పడగొట్టి భారత జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించింది. గతేడాది జరిగిన మహిళల వన్డే ప్రపంచకప్‌లోనూ 14 వికెట్లు సాధించి భారత జట్టు విజయయాత్రలో కీలక భూమిక పోషించింది.

### దీప్తి శర్మ ర్యాంకు పతనం

భారత సీనియర్ స్పిన్నర్ దీప్తి శర్మ ఐసీసీ టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్‌లో మూడు స్థానాలు కోల్పోయి ఎనిమిదో ర్యాంకుకు పడిపోయింది. పాకిస్థాన్‌పై ఐదు వికెట్లు సాధించినప్పటికీ టాప్--5లో స్థానం నిలబెట్టుకోలేకపోయింది.

### నారా లోకేశ్ అభినందనలు

ప్రపంచ నంబర్‌వన్ బౌలర్‌గా నిలిచిన శ్రీచరణికి ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. సామాజిక మాధ్యమాల ద్వారా స్పందించిన ఆయన, క్రికెట్‌లోకి అడుగుపెట్టిన తొలినాళ్లలో శ్రీచరణి ఎదుర్కొన్న సవాళ్ల గురించి గతంలో ఆమెతో మాట్లాడిన విషయాలను గుర్తుచేసుకున్నారు.

ప్రతిభ, పట్టుదల, కఠోర శ్రమ ఉంటే విజయం తప్పక దక్కుతుందని శ్రీచరణి నిరూపించిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఆమె విజయాన్ని గర్వంగా భావిస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

# ఆటపట్టు సెంచరీతో శ్రీలంక ఘన విజయం



**బలగం టీవీ, హైదరాబాద్**

మహిళల టీ20 ప్రపంచకప్‌లో సెమీఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకుంటూ శ్రీలంక జట్టు కీలక విజయాన్ని నమోదు చేసింది. కెప్టెన్ చమరి ఆటపట్టు విధ్వంసక శతకంతో చెలరేగడంతో ఐర్లాండ్‌పై శ్రీలంక 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కౌంటీ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత ఓవర్లలో 130 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంకకు కెప్టెన్ చమరి ఆటపట్టు అద్భుత ఇన్నింగ్స్‌తో విజయాన్ని అందించింది.ఐర్లాండ్ బౌలర్లపై ఎదురుదాడికి దిగిన చమరి ఆటపట్టు కేవలం 30 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసింది. అనంతరం మరింత దూకుడుగా ఆడిన ఆమె అజేయంగా 106 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చింది.

శ్రీలంక స్కోరు 98 పరుగుల వద్ద ఓపెనర్ ఇమేష దులానీ 20 పరుగులు చేసి ఔటైనా, ఆటపట్టు మరో ఎండ్‌లో నిలకడగా ఆడుతూ జట్టుకు విజయాన్ని ఖాయం చేసింది. కెల్లీ బౌలింగ్‌లో బౌండరీ, సింగిల్‌తో ఈ టోర్నీలో తొలి శతకాన్ని నమోదు చేసింది.

### నాలుగో టీ20 సెంచరీ

అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో చమరి ఆటపట్టుకు ఇది నాలుగో సెంచరీ కావడం విశేషం. ఈ ప్రపంచకప్‌లో నమోదైన తొలి శతకం కూడా ఇదే. ఆమె ధాటికి శ్రీలంక 16.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది.

### సెమీస్ రేసు ఆసక్తికరం

ఈ విజయంతో శ్రీలంక రెండు విజయాలు, నాలుగు పాయింట్లతో గ్రూప్–బీలో నాలుగో స్థానంలో నిలిచి సెమీఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. మరోవైపు వరుసగా నాలుగో ఓటమి చవిచూసిన ఐర్లాండ్ టోర్నీ నుంచి పూర్తిగా నిష్క్రమించింది. చమరి ఆటపట్టు అద్భుత ఇన్నింగ్స్‌తో గ్రూప్–బీ సెమీఫైనల్ పోరు మరింత ఆసక్తికరంగా మారింది.

# రంగారెడ్డి రైజర్స్‌కు విజయం



**బలగం టీవీ, హైదరాబాద్**

టీజీ20 లీగ్‌లో భాగంగా మంగళవారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో రంగారెడ్డి రైజర్స్ జట్టు ఐదు వికెట్ల తేడాతో మెదక్ ఫాల్కన్స్‌పై విజయం సాధించింది. 165 పరుగుల లక్ష్యాన్ని 18.2 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించి టోర్నీలో కీలక విజయాన్ని నమోదు చేసింది.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన మెదక్ ఫాల్కన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి పూర్ణానందరావు 20 బంతుల్లో 38 పరుగులు చేసి జట్టుకు వేగవంతమైన ఆరంభం అందించాడు. నమన్ అగర్వాల్ 37 పరుగులతో రాణించాడు. మధ్య వరుసలో విక్రమ్ నాయక్ 38 బంతుల్లో 49 పరుగులు చేసి జట్టును ఆదుకున్నాడు. ఒక ఫోర్, నాలుగు సిక్సర్లతో ఆకట్టుకున్న అతడు అర్ధసెంచరీకి ఒక్క పరుగు దూరంలో నిలిచిపోయాడు. సూర్యతేజ 10 పరుగులు చేయగా, శృంజిత్ రెడ్డి, రవితేజలు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. రంగారెడ్డి బౌలర్లలో తనయ్ త్యాగరాజన్ మూడు వికెట్లు పడగొట్టగా, కరియప్ప రెండు వికెట్లు తీశాడు. తనయ్ జడ్డూ, అరుణ్‌కుమార్ తలో వికెట్ సాధించారు.

165 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రంగారెడ్డి రైజర్స్‌కు బ్యాటర్లు సమష్టిగా రాణించారు. రాకేశ్ అజేయంగా 38 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఆరోన్ జార్జ్ 27, అవినాశ్‌రావు 25, తనయ్ త్యాగరాజన్ 21 పరుగులు చేసి జట్టుకు కీలక సహకారం అందించారు. అంతిమ దశలో రాకేశ్ నిలకడగా ఆడడంతో రంగారెడ్డి జట్టు 18.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. మెదక్ ఫాల్కన్స్ బౌలర్లలో వరుణ్ రెండు వికెట్లు తీశాడు. తేజ, ఫూజీ, అహ్వానన్ తలో వికెట్ సాధించినప్పటికీ జట్టుకు విజయాన్ని అందించలేకపోయారు. ఈ విజయంతో రంగారెడ్డి రైజర్స్ టీజీ20 లీగ్‌లో తమ ఖాతాలో కీలక విజయాన్ని నమోదు చేసుకోగా, మెదక్ ఫాల్కన్స్ మరో పరాజయాన్ని మూటగట్టుకుంది.

# అల్జీరియా చేతిలో జోర్డాన్ ఓటమి..

## ఫిఫా వరల్డ్‌కప్ నుంచి నిష్క్రమణ

**బలగం టీవీ, హైదరాబాద్**



గ్రూప్ జేలో కీలక మ్యాచ్‌లో అల్జీరియా చేతిలో 2-1 తేడాతో ఓడిన జోర్డాన్ ఫిఫా వరల్డ్‌కప్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. తొలి అర్ధభాగంలో ఆధిక్యం సాధించినప్పటికీ, రెండో అర్ధభాగంలో అల్జీరియా పుంజుకోవడంతో జోర్డాన్‌కు నిరాశ ఎదురైంది.

క్యాలిఫోర్నియాలోని సాంటా క్లారా వేదికగా మంగళవారం జరిగిన ఈ పోరులో ఇరు జట్లు నాకౌట్ అవకాశాల కోసం తీవ్రంగా పోరాడాయి. మ్యాచ్ ప్రారంభం నుంచే దూకుడుగా ఆడిన జోర్డాన్ తొలి అర్ధభాగంలో ఆధిపత్యం చెలాయించింది.

అరంగేట్రం చేస్తున్న యువ ఆటగాడు నిజర్ అల్ రష్దన్ ప్రత్యర్థి రక్షణను ఛేదించి తొలి గోల్ నమోదు చేశాడు. దీంతో జోర్డాన్ 1-0తో ఆధిక్యంలోకి వెళ్లి తొలి అర్ధభాగాన్ని ముగించింది.

అయితే రెండో అర్ధభాగంలో అల్జీరియా అద్భుతంగా పుంజుకుంది. 69వ నిమిషంలో నధీర్ బెన్‌బౌలీ సమం చేసే గోల్ సాధించగా, అనంతరం అమినే గౌయిరి విజయం ఖాయం చేసే గోల్ నమోదు చేశాడు. దీంతో అల్జీరియా 2-1తో కీలక విజయాన్ని అందుకుంది.

తొలి మ్యాచ్‌లో అర్జెంటీనా చేతిలో ఓడిన అల్జీరియా ఈ విజయంతో టోర్నీలో బోణీ కొట్టగా, వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిన జోర్డాన్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.